APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం



సంపుటి : 1 | సంచిక : 15 | ఒంగోలు | బుధవారం 17-9-2025 | ఎడిటర్ : కుమార్ | పబ్లిషర్ : నరాల మురళి | పేజీలు : 4 | వెల : రూ. 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar



## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్

**దెహ్రాదూన్‌ను ముంచెత్తిన వరదలు**

**8 మంది కార్మికులు మృతి!**

**మరోసారి క్లౌడ్ బరస్ట్- పలువురు గల్లంతు**

**ఉత్తరాఖండ్ :** ఉత్తరాఖండ్ దెహ్రాదూన్‌లో మేఘవిస్ఫోటనం సంభవించింది. సహస్రధారలో పోటెత్తిన మెరుపు వరదల్లో పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద, ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు, దుకాణాలు, హోటళ్లు దెబ్బతినగా, వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. సహాయకచర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, ప్రభావిత ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

**విద్యాసంస్థలకు సెలవులు :** దెహ్రాదూన్‌లో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. తపోవన్ ప్రాంతంలో నివాసాలు జలమయమయ్యాయి. వరదనీరు భారీగా చేరడంతో జిల్లాలోని తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. మాల్‌దేవతా ప్రాంతంలో ఓ వంతెన కొట్టుకుపోయింది. ముస్సోరీలో కూడా భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు.

**కార్మికుల మృతి? :** ప్రేమ్‌నగర్ ప్రాంతంలో మైనింగ్ పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా వరద ప్రవాహం రావడంతో అందులో అనేక మంది కార్మికులు చిక్కుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్?గా మారింది. ట్రక్కుపైన ఉన్న కార్మికులు ఒడ్డున ఉన్న ప్రజలను రక్షించమని వేడుకుంటున్నట్లు వీడియాలో కనిపిస్తుంది. కొన్ని సెకన్ల తర్వాత ట్రాలీని కొట్టుకుపోయి బోల్తా పడింది. దీంతో ఎనిమిది కార్మికులు చనిపోయినట్లు భావిస్తున్నారు అధికారులు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**నీట మునిగిన తపకేశ్వర్ ఆలయం :** అదే సమయంలో భారీ వర్షాలకు తమ్సా ఉప్పొంగి ప్రవహించడంతో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన తపకేశ్వర్ మహాదేవ్ ఆలయం నీట మునిగింది. ఆలయ ప్రాంగణంలోకి నీరు ప్రవేశించి హనుమాన్ విగ్రహం వరకు చేరింది. అయినప్పటికీ గర్భగుడి సురక్షితంగా ఉందని ఆలయ పూజారి

మిగతా 2లో

## మత మార్పిడి చట్టాలపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం



**రాష్ట్రాలకు 4వారాల గడువు**

**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** వివిధ రాష్ట్రాలు రూపొందించిన మత మార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్,

మిగతా 2లో

## దళితవాడల్లో 1000 ఆలయాలు నిర్మాణం

**టీటీడీ పాలకమండలి నిర్ణయాలు వెల్లడించిన ఛైర్మన్ బీఆర్ నాయుడు**

**మతమార్పిడుల కట్టడికి శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మిస్తామని వెల్లడి**



**తిరుమల, ప్రజలకు చేరువ ప్రతినిధి :** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో మంగళవారం ఛైర్మన్ అధ్యక్షతన టీటీడీ పాలక మండలి సమావేశం

మిగతా 2లో

## ప్రజలకు సంతృప్తిస్థాయిలో సేవలందించాలి

**రెవెన్యూశాఖ పనితీరుపై చంద్రబాబు ఆగ్రహం**

**కలెక్టర్ల చూసే దస్త్రాల నాణ్యతను స్వయంగా పరిశీలిస్తానని సీఎం హెచ్చరిక**

**రెండు నెలల్లో 100% ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాలని స్పష్టం**



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :**

ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్షేపించారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు. రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్?లైన్?లో ఉండాల్సిందేనని తేల్చిచెప్పారు. మానుప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తీసుకువస్తామని చెప్పారు. నెక్ట్స్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అవేర్ ద్వారా 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోందని గుర్తు చేశారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు ఆక్టోబరు

మిగతా 2లో

## డీఎస్సీలో మహిళల 'మెగా' ప్రతిభ

**జాబితాను ఎక్స్‌లో విడుదల చేసిన మంత్రి లోకేశ్**



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో మహిళలు ప్రతిభ చాటారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి అత్యధికంగా 49.9% పోస్టులను కైవసం చేసుకున్నారు. అన్నిరకాల పోస్టులకు 15,941 మంది ఎంపిక కాగా, వారిలో 7,955 మంది మహిళలే ఉండడం గమనార్హం. అభ్యర్థుల తుది జాబితాను విద్యాశాఖ మంత్రి లోకేశ్ 'ఎక్స్' వేదిక ద్వారా విడుదల చేశారు. వివరాలను ఆ శాఖ కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు రాష్ట్ర సచివాలయంలో సోమవారం విలేకర్లకు వెల్లడించారు. విద్యాశాఖ 16,347 పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. రిజర్వేషన్ అభ్యర్థులు లేనందున 406 పోస్టులు భర్తీ కాలేదు. ఈ డీఎస్సీ రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద, అత్యంత పారదర్శక ప్రక్రియగా నిలిచిపోనుందని, కోర్టులో వందకుపైగా కేసులు దాఖలైనా ఏ ఆటంకమూ లేకుండా నియామకాలను పూర్తి చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. కేవలం 150 రోజుల్లోనే: మెగా డీఎస్సీని ప్రభుత్వం 150 రోజుల్లోనే పూర్తి చేసింది. ప్రాథమిక 'కీ'పై 40 వేల అభ్యంతరాలు వచ్చాయి. అన్నింటినీ పరిశీలించిన

మిగతా 2లో

## పెండింగ్ కేసులపై దృష్టిపెట్టాలి

**డియస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్**



**(హనుమంతునిపాడు/కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి)**

హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ ను కనిగిరి డియస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితోమాట్లాడి వారికి ప్రస్తుతం పోలీస్ శాఖ వినియోగిస్తున్న టెక్నాలజీల గురించి సూచనలు చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, మహిళా సహాయక కేంద్రం, రికార్డ్స్, సీడీ ఫైల్స్ మరియు తదితర అంశాలను సమీక్షించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై ఆరా తీసి ఎస్ హెచ్ఓకు పలు సూచనలు చేసారు. 194 బి ఎన్ ఎస్ ఎస్, మిస్సింగ్ కేసులు మరియు పాత పెండింగ్ కేసులలో

మిగతా 2లో



## మంత్రి వీరాంజనేయ స్వామిని కలిసిన కలెక్టర్

**ప్రకాశం, ప్రజలకి చేరువ ప్రతినిధి**

మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ రాజాబాబు మంగళవారం నాడు తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలపై ఇరువురు చర్చించారు.

## దీపం పథకంతో ఏపీలో పెరిగిన గ్యాస్ సిలిండర్ల వినియోగం

**దేశంలో కంటే ఏపీలోనే గ్యాస్ సిలిండర్ల సగటు వినియోగం పెరుగుదల**

**వెల్లడించిన పౌరసరఫరాలశాఖ ఇన్‌ఛార్జ్ కార్యదర్శి సౌరభ్‌గౌర్**




**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :**

దీపం-2 పథకాన్ని అమలు చేయడం వల్ల దేశంలో కంటే రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల సగటు వినియోగం పెరిగిందని పౌరసరఫరాల శాఖ ఇన్‌ఛార్జ్ కార్యదర్శి సౌరభ్‌గౌర్ తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాలపై సమీక్ష సందర్భంగా దీపం-2, అదే విధంగా ధాన్యం కొనుగోలుపై ఆయన ప్రజంటేషన్ ఇచ్చారు. 'దీపం-2 పథకం కింద రూ.1,554 కోట్ల వ్యయంతో 1.4 కోట్ల మందికి ఉచితంగా సిలిండర్లు ఇచ్చామని ఈ సందర్భంగా వెల్లడించారు. మూడో విడత కింద 65 లక్షల మందికి ఇప్పటివరకు అందించామని అన్నారు. మొదటి విడతలో 2 లక్షల మంది ఖాతాల్లో నగదు జమ కాని సమస్య ఉత్పన్నమైతే మూడో విడతలో దాన్ని 35 వేలకే పరిమితం చేశామని గుర్తు చేశారు. దాదాపు 3,500 రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా సౌకర్యాలను కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రబీ, ఖరీఫ్‌ల్లో వినియోగించిన వాహనాలు, కొనుగోలు చేసిన రైతుల వివరాలన్నీ సాఫ్ట్‌వేర్‌లో అందుబాటులో ఉంచామని వివరించారు.

**ఉచిత గ్యాస్‌కు ఈ కార్డులు తప్పనిసరి**

వంటగ్యాస్ పై రాయితీని పొందాలంటే రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్?లు తప్పనిసరిగా ఉండాలి. కుటుంబ సభ్యులలో ఎవరి పేరుమీద కనెక్షన్ ఉందో ఆ వ్యక్తి పేరు రేషన్ కార్డులో ఉంటే రాయితీ వస్తుంది. భార్య పేరుతో రేషన్ కార్డు, భర్త పేరుతో గ్యాస్ కనెక్షన్ ఉన్నా

మిగతా 2లో

ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం

# సంపాదకీయం

## ప్రైవేటు చేటు

కొత్తగా రాష్ట్రానికి మంజూరైన గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) కిందికి తీసుకొస్తూ టిడిపి కూటమి ప్రభుత్వం చేసిన నిర్ణయం ఒకవైపు వైద్య విద్యనభ్యసించాలని ఆశ పడుతున్న పేద, మధ్యతరగతి యువతకు వైద్య విద్యకు దూరం చేస్తుండగా ఇంకోవైపు ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతుంది. వైద్య విద్యను, వైద్య సేవలను మరింత ఖరీదైన మార్కెట్ సరుకుగా మార్చేందుకు సర్కారు పూనుకోవడం ఆందోళన కలిగించే విషయం. లోక్‌సభ నియోజకవర్గానికొక మెడికల్ కాలేజీ ఉండాలన్న నీతిఆయోగ్ నిర్దేశం మేరకు గత వైసిపి హయాంలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా 17 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి లాంఛనప్రాయ అనుమతులొచ్చాయి. వాటిలో ఐదు కాలేజీలు లెటర్ ఆఫ్ పర్మిషన్ ప్రాతిపదికన ప్రారంభమయ్యాయి. గిరిజన, మారుమూల ప్రాంతాల్లో పూర్తి స్థాయి కేంద్రం నిధులతో మరో రెండు కాలేజీలూ మొదలయ్యాయి. కాగా రాష్ట్రానికి మంజూరైన మెడికల్ కాలేజీలలో పదింటిని పిపిపి పద్ధతిలో నడిపేందుకు కూటమి సర్కార్ ఇటీవల కేబినెట్‌లో తీర్మానం ఆమోదించి ప్రభుత్వరంగానికి నిలువునా పాతరేసింది. ప్రభుత్వం నడపాల్సిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగించి చేతులు దులుపుకోవడం సర్కార్ తన బాధ్యత నుంచి తప్పుకోవడమే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు కూటమి సర్కారు చెప్పేవి సాకులు మాత్రమే. నిపుణుల కొరత, సౌకర్యాల లోటు, పెట్టుబడులు లేమి వలన ప్రైవేటుకు ఇస్తున్నామనడం బూటకం. ఒక్కొక్క కాలేజీ నిర్మాణానికి రూ.500 కోట్లవుతుంది. వాటిలో కేంద్రం 80 శాతం నిధులు తన బడ్జెట్ నుంచి ఇవ్వాలి. తతిమ్మా 20 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్ నుంచికానీ, నాబార్డు ఇత్యాది బ్యాంకుల నుంచి కానీ రుణం తీసుకొనే వెసులుబాటు ఉంది. మంజూరైన కొన్ని కాలేజీల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయి. ప్రభుత్వం 50-60 కోట్లు సమకూర్చితే పూర్తయ్యేవీ ఉన్నాయి. ఆ వైపు ఆలోచించకుండా ప్రైవేటుకు అప్పగిండాన్నిబట్టి ప్రభుత్వం ఎంచుకున్న దారేమిటో స్పష్టమవుతుంది. దాదాపు 80 శాతం ప్రభుత్వ నిధులతో నిర్మాణమయ్యే కాలేజీలను 20 శాతం పెట్టుబడుల కోసం ప్రైవేటు చేతిలో పెడతారన్నమాట! ప్రైవేట్ అంటే ఫక్తు లాభాల కోసమే పని చేస్తాయి తప్ప హ్యూమన్ ఫేస్ ఉండదన్న విషయం తెలిసిందే. నిర్వహణా బాధ్యతలు చేపట్టిన ప్రైవేట్, కార్పొరేట్లు కచ్చితంగా సీట్లను వేలం వేసి అమ్ముకుంటాయి. ఇప్పటికే ప్రైవేటు కాలేజీల్లో సీటు కోటి వరకు పలుకుతున్న దృష్టాంతాలెన్నో! ప్రైవేటు కాలేజీలకే పరిమితమైన ఈ దోపిడీ ఇక ప్రభుత్వం కింద నడపాల్సిన పిపిపి కాలేజీకూ విస్తరిస్తుంది. కోటీశ్వరులే డాక్టర్లు కాగలుగుతారు. ఆ విధంగా డాక్టర్లయిన వారు తాము పెట్టిన ఖర్చుకు రిటర్న్స్ ఆశిస్తారు. ప్రజారోగ్యానికి, పేదల వైద్య సేవలకు భారీ గండి పడుతుంది. ప్రైవేటీకరణ, పిపిపి.. రెండూ వేర్వేరనడం ప్రజలను, యువతను తప్పుదారి పట్టించే వాదన. రెండు విధానాల్లోనూ సీట్ల అమ్మకం, నిర్వహణ కామన్ పాయింట్. ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుసంధానంగా నడిచే ఆస్పత్రుల్లో వైద్య సేవలు ఉచితంగా అందుతాయి. పిపిపి విధానంలో వైద్య సేవలను ప్రజలు డబ్బులు చెల్లించి కొనుక్కోవాల్సిందే. ౦

(మొదటి పేజీ తరువాయి)

## సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హరియాణా, ఝూరండ్, కర్ణాటక తమ సమాధానాలను తెలియజేయడానికి నాలుగు వారాల గడువును ఇచ్చింది. రాష్ట్రాల ప్రతిస్పందన అందిన తర్వాత మతమార్పిడి నిరోధక చట్టాల అమలును నిలిపివేయాలన్న విజ్ఞప్తులను పరిశీలిస్తామని స్పష్టం చేసింది. పిటిషనర్లను రెండు వారాల తర్వాత రిజాయిండర్లు దాఖలు చేయడానికి అనుమతించింది. మత మార్పిడి చట్టాలపై స్టే విధించాలన్న పిటిషనర్ల అభ్యర్థనను ఆరు వారాల తర్వాత పరిశీలిస్తామని వెల్లడించింది. పలు రాష్ట్రాలు రూపొందించిన మత మార్పిడి చట్టాల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారించింది.

**యూపీలో కఠినమైన చట్టం :** వివిధ రాష్ట్రాలు రూపొందించిన మత మార్పిడి నిరోధక చట్టాల చట్టబద్ధతను సవాలు చేస్తూ 'సిటిజన్స్ ఫర్ పీస్ అండ్ జస్టిస్' అనే స్వచ్ఛంద సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. ఈ ఎన్జీఓ తరఫున సీనియర్ న్యాయవాది చందర్ ఉదయ్ సింగ్ సుప్రీంకోర్టు ఎదుట వాదనలు వినిపించారు. ప్రస్తుత మత మార్పిడి నిరోధక చట్టంలో ఉత్తర్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు మరింత కఠినమైన మార్పులను తీసుకొచ్చాయన్నారు. వాటిని దృష్టిలో ఉంచుకుని మత మార్పిడి నిరోధక చట్టం అమలుపై స్టే విధించాలని కోరారు. ఈ చట్టాలను మత స్వేచ్ఛ చట్టం అని పిలిచినప్పటికీ, అవి మైనారిటీల మత స్వేచ్ఛను హరిస్తున్నాయని తెలిపారు. ఈ చట్టం ప్రకారం మతమార్పిడులకు పాల్పడితే 20 ఏళ్లు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని, దీన్ని జీవిత ఖైదుకు కూడా పెంచవచ్చని అన్నారు. బెయిల్ నిబంధనలు కూడా పీఎంఎల్ఏ చట్టంలాగే కఠినంగా ఉన్నాయని కోర్టుకు తెలియజేశారు. అలాగే మతాంతర వివాహం చేసుకున్నవారికి బెయిల్ రావడం కష్టతరమవుతుందని పేర్కొన్నారు. చాలా రాష్ట్రాలు ఇప్పటికే ఇటువంటి చట్టాలను అమలు చేశాయని, ఈ విషయంలో తాజాగా రాజస్థాన్ ఒక చట్టాన్ని ఆమోదించిందని సుప్రీంకోర్టు ఎదుట సింగ్ వాదనలు వినిపించారు. ఉత్తర్?ప్రదేశ్?లో ప్రవేశపెట్టిన సవరణలు ప్రకారం ఎవరైనా వ్యక్తి ఫిర్యాదు చేయవచ్చని, పండగల సమయంలో గుంపులు మత మార్పిడి చేసుకున్న వారిని అడ్డుకుంటున్నాయని స్పష్టం చేశారు. స్పెషల్ లీవ్ పిటిషన్లలో దాఖలు చేసిన సవరణ దరఖాస్తులను అనుమతించాలని ఆయన కోరారు. అలాగే మధ్యప్రదేశ్ ఆమోదించిన మత మార్పిడి నిరోధక చట్టంపై మధ్యంతర స్టే విధించాలని సీనియర్ న్యాయవాది ఇందిరా జై సింగ్ దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ తరఫున వాదిస్తున్న న్యాయవాది వృందా గ్రోవర్ కూడా తన క్లయింట్ కూడా ఈ చట్టాలను నిలిపివేయాలని పిటిషన్ దాఖలు చేశారని ధర్మాసనానికి తెలియజేశారు.

**రాష్ట్రాల తరఫున వాదించింది ఎవరంటే?**

మత మార్పిడి నిరోధక చట్టాల అమలుపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై ప్రతిస్పందన తెలియజేయాలని రాష్ట్రాల తరఫున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్?కు ధర్మాసనం తెలిపింది. మూడు-నాలుగేళ్ల తర్వాత అకస్మాత్తుగా వారు స్టే కోసం దాఖలు చేస్తారని నటరాజ్ పేర్కొన్నారు. తాము ప్రతిస్పందనలు దాఖలు చేస్తామన్నారు. మోసపూరిత మత మార్పిడులపై నిషేధం కోరుతూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్‌ను కూడా ధర్మాసనం డీ-ట్యాగ్ చేయాలని ఆదేశించింది. ఈ కేసును కమ్యూనికేట్ చేసేందుకు పిటిషనర్ల తరఫున న్యాయవాది శ్రుష్టిని, రాష్ట్రాల తరఫున న్యాయవాది రుచిరాను నోడల్ న్యాయవాదిగా నియమించింది.

**పిటిషన్‌లో ఏముందంటే?**

మత మార్పిడి నిరోధక చట్టాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 25 లను ఉల్లంఘిస్తున్నాయని 'సిటిజన్స్ ఫర్ పీస్ అండ్ జస్టిస్' అనే స్వచ్ఛంద సంస్థ పిటిషన్?లో పేర్కొంది. ఎందుకంటే ఇవి ఒక పౌరుడి వ్యక్తిగత స్వేచ్ఛ, తనకు నచ్చిన మతాన్ని ఆచరించే స్వేచ్ఛను అణిచివేసే అధికారం రాష్ట్రాలకు కల్పిస్తున్నాయని ఆరోపించింది. ఈ క్రమంలో మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు పలు రాష్ట్రాల స్పందన కోరింది.

## దళితవాడల్లో 1000 ఆలయాలు నిర్మాణం

జరిగింది. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్?తో కలిసి ఛైర్మన్ బీఆర్? నాయుడు మీడియాకు వెల్లడించారు. మతమార్పిడులను అరికట్టడమే లక్ష్యం: దళితవాడల్లో వెయ్యి ఆలయాలను నిర్మించేందుకు తీర్మానించినట్లు బీఆర్? నాయుడు తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఆరు ఆలయాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఈ ఆలయాల నిర్మాణానికి శ్రీవాణి ట్రస్టు నిధులను వినియోగించి, మతమార్పిడులను అరికట్టడమే లక్ష్యంగా ముందుకెళు న్నామని చెప్పారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించామని ఛైర్మన్ తెలిపారు. ఈనెల 23న అంకురార్పణ, 24న మీనలగ్నంలో ధ్వజారోహణ జరగనుంది. 24 నుంచి అక్టోబర్ 2 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని ఆయన వివరించారు. భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు 24న స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని ప్రకటించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ఠ ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సెప్టెంబరు 25వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పీఏసీ- 5 వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యంగా గరుడసేవ రోజున మూడు లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తిరుమలలోని రద్దీ ప్రాంతాల్లో అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, బ్రహ్మోత్సవాలలో చిన్న పిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. బ్రహ్మోత్సవాల చిత్రీకరణ కోసం ఒక ముంబయి సంస్థ ముందుకొచ్చి ఉచితంగా ఈ సేవ చేయనున్నట్లు తెలిపారు. అలాగే భక్తుల రద్దీపై ఎప్పటికప్పుడు శాటిలైట్ పిక్చర్లు తీసుకుని క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలను తొలిసారి ఇస్రో పరిశీలించబోతోందని వెల్లడించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఇస్రో సహకారంతో శాట్‌లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను లెక్కించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పది రోజులపాటు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్ఆర్ఐ, చిన్నపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామని, బ్రేక్ దర్శనాలు కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశామని వెల్లడించారు. ప్రతి రోజు 8 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ నెల 28న గరుడ సేవ సందర్భంగా 27వ తేదీ రాత్రి 9 గంటల నుంచి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నామన్నారు. అదేవిధంగా, అలిపిరి, శ్రీవారి మెట్టు నడక దారులు 28వ తేదీన రోజంతా తెరిచే ఉంటాయని వెల్లడించారు. నిరాధార ఆరోపణలు చేస్తే క్రిమినల్ కేసులు: అంతేకాకుండా, టీటీడీపై నిరాధార ఆరోపణలు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతీయాలని ప్రయత్నించే ఎవరైనా ఉంటే, వారిని జైలుకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ స్పష్టం చేశారు. మొత్తంగా ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు భక్తుల సౌకర్యం, మత పరిరక్షణ, టీటీడీ ప్రతిష్ఠను కాపాడే దిశగా కీలకంగా నిలవనున్నాయి.

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్

ఆచార్య బిపిన్ జోషి వెల్లడించారు. ఉదయం నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించిందని, ఆలయ ప్రాంగణం మొత్తం మునిగిపోయిందని అన్నారు.

"ఉదయం 5 గంటల నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించింది. ఆలయ ప్రాంగణం మొత్తం నీట మునిగిపోయింది. ఇలాంటి పరిస్థితి చాలా కాలంగా జరగలేదు. వివిధ ప్రదేశాలలో నష్టాలు సంభవించాయి. ఈ సమయంలో ప్రజలు నదుల దగ్గరకు వెళ్లకుండా ఉండాలి. ఆలయ గర్భగుడి సురక్షితంగా ఉంది. ఇప్పటివరకు ఎటువంటి మానవ నష్టం సంభవించలేదని సమాచారం" అని ఆయన అన్నారు.

**ధామికి మోదీ ఫోన్?**

అయితే ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితిపై ఆరా తీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆరా తీశారు. "ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులకు చాలా నష్టం జరిగింది. జీవనోపాధి దెబ్బతింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా నాతో మాట్లాడి అన్ని వివరాలను తీసుకున్నారు" అని ధామి తెలిపారు.

ఈ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు ధామి తెలిపారు. దీంతో కృతజ్ఞతలు చెప్పారు. వారి మార్గదర్శకత్వం, మద్దతు రాష్ట్రంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిపాలనా యంత్రాంగం పూర్తిగా చురుగ్గా ఉందని, యుద్ధ ప్రాతిపదికన రక్షణ మరియు సహాయ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలియజేశారు.

వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఏ బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని, సహాయ సామగ్రి, సురక్షితమైన ఆశ్రయం, ఆహారం, నీరు, వైద్య సౌకర్యాలు వెంటనే అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుంది. పరిపాలన ఇప్పటికే హై అలర్ట్‌లో ఉంది. పోలీసులు, స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు" అని ధామి తెలిపారు.

## ప్రజలకు సంతృప్తిస్థాయిలో

చివరినాటికి సిద్ధం అవుతాయని తెలిపారు. జిల్లాలోని అత్యుత్తమ పరిశ్రమ, యూనివర్సిటీ, బ్యాంకు లీడ్ పార్టనర్‌గా ఓ ఎకోసిస్టంను తయారు చేయాలని సూచించారు. టెక్నాలజీ అంశాలపై అక్టోబరు నెలలో మంత్రులు, హెచ్ఓడీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీఎం వెల్లడించారు. సీసీటీవీ అనలటిక్స్, ఆర్టీఐహెచ్ పైనా కలెక్టర్ల సదస్సులో చర్చించారు. నవంబరులోగా డేటాలేక్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి జిల్లాలు ఎక్కడ ఇంప్రూవ్ చేసుకోవాలో కూడా రియల్ టైమ్?లోనే చెప్పేలా వ్యవస్థ ఉండాలని దిశానిర్దేశం చేశారు.

బ్యాండ్ విడ్త్‌లేని సమయం నుంచి అత్యధిక బ్యాండ్ విడ్త్?తో పనిచేసే సమయం వచ్చిందని గుర్తు చేశారు. క్వాలిఫికేషన్ కలిగిన యువ అఖిల భారత సర్వీసు అధికారుల సేవల్ని వినియోగించుకుంటామని వివరించారు. ఏపీలో టెక్నాలజీ ఎకో సిస్టం క్రియేట్ చేసేందుకు ఐదుగురు యువ అధికారులను నియమించామని తెలిపారు. లాస్ట్ మైల్ వరకూ ప్రయోజనాలు అందేలా టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. వచ్చే రెండేళ్లలో ఈ ఫలితాలను కూడా అందుకోవచ్చునని తెలిపారు.

ప్రభుత్వ శాఖలు అందించే వివిధ సేవలకు సంబంధించి సర్వీస్ రేటింగ్ చేస్తున్నామని, అన్ని ప్రభుత్వ సేవల్ని రేటింగ్ చేయాలని నిర్ణయించిన్నట్లు వెల్లడించారు. ఐటీ, క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నెన్స్, డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై సమీక్ష నిర్వహించారు.

జనవరి నుంచి చెత్త ఎక్కడా కనిపించకూడదు: కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. జనవరి నుంచి చెత్త అనేది ఎక్కడా కనిపించకూడదని స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా, అది రాష్ట్రమంతా వర్తింపచేయండని సూచించారు.

ఏటి కొప్పాక, కొండపల్లి బొమ్మలు మన సంస్కృతీ సంప్రదాయం, ఆ వృక్షాలు పెంచడానికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్లు నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు.

గిరిజన, వెనకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని తెలిపారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దండని ఆదేశించారు. రూరల్ ఏరియా అర్బన్ సౌకర్యాలతో ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు.

స్వచ్ఛత అంటే క్లీన్లీనెస్ ఒక్కటే కాదని, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. స్వచ్ఛతాహీ సేవ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకూ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీరోడ్లు ఉన్నా డ్రెయిన్లు సరిగ్గా లేవని, మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాలు శుభ్రంగా ఉండేలా కలెక్టర్లు చూసుకోవాలని సీఎం సూచించారు. నెట్ జీరో, వేస్ట్ టూ వెల్త్ కాన్సెప్టుతో పని చేయాలన్నారు. 2029కి 39 శాతానికి 2047కి 50 శాతానికి గ్రీన్ కవర్ చేరుకోవాలని ఆదేశించారు.౦

## డీఎస్సీలో మహిళల 'మెగా' ప్రతిభ

తర్వాతే తుది 'కీ' విడుదల చేసింది. రాత పరీక్షకు 80%, టెట్‌కు 20% వెయిటేజీతో ఫలితాలను విడుదల చేసింది. ఏకంగా 69 కేటగిరీల్లో డీఎస్సీ నిర్వహించింది. ఎక్కువ మంది అభ్యర్థులు రాయడం, పరీక్షలను విడతల వారీగా నిర్వహించడంతో 9 కేటగిరీల్లో నార్మలైజేషన్‌ను పాటించింది. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను ఆగస్టు 28 నుంచి 7 దశల్లో నిర్వహించి ఈ నెల 13తో ముగించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీ ఫైల్?పై సీఎం చంద్రబాబు తొలి సంతకం చేశారు. ఏప్రిల్ 20న మెగా డీఎస్సీ ప్రకటన విడుదలైంది. 3,36,300 మంది నుంచి 5,77,675 దరఖాస్తులు వచ్చాయి.

**ఎన్నో ప్రత్యేకతలు:** ఈసారి మెగా డీఎస్సీకి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఎస్సీ వర్గీకరణ తర్వాత నిర్వహించిన మొదటి డీఎస్సీ ఇదే. స్పోర్ట్స్ కోటాకు 3% రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా పోస్టులను భర్తీ చేసిన ప్రక్రియా ఇదే. క్రీడా కోటాలో ఎలాంటి పోటీ పరీక్ష రాయకుండా 372 మందికి ఉద్యోగాలు వచ్చాయి. మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, క్రీడా కోటా సహా అన్ని కేటగిరీల్లో వెర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లు అమలు చేసిన మొదటి నియామకాలూ ఇవే.

ఉమ్మడి జిల్లాల వారీగా పోస్టుల భర్తీ ఇలా:

| జిల్లా | ఖాళీల ప్రకటన | భర్తీ | మిగులు |
|---|---|---|---|
| అనంతపురం | 811 | 755 | 56 |
| చిత్తూరు | 1,478 | 1,408 | 70 |
| తూర్పుగోదావరి | 1,353 | 1,349 | 4 |
| గుంటూరు | 1,159 | 1,140 | 19 |
| కడప | 712 | 680 | 32 |
| కృష్ణా | 1,213 | 1,203 | 10 |
| కర్నూలు | 2,678 | 2,590 | 88 |
| నెల్లూరు | 673 | 657 | 16 |
| ప్రకాశం | 672 | 661 | 11 |
| శ్రీకాకుళం | 543 | 535 | 8 |
| విశాఖపట్నం | 1,139 | 1,134 | 5 |
| విజయనగరం | 583 | 578 | 5 |
| పశ్చిమగోదావరి | 1,074 | 1,063 | 11 |
| రాష్ట్ర స్థాయి | 259 | 243 | 16 |
| జోన్-1 | 395 | 390 | 5 |
| జోన్-2 | 347 | 330 | 17 |
| జోన్-3 | 572 | 558 | 14 |
| జోన్-4 | 686 | 667 | 19 |
| మొత్తం | 16,347 | 15,941 | 406 |

**22 నుంచి కౌన్సెలింగ్:** డీఎస్సీ అభ్యర్థుల పోస్టింగ్‌లకు ఈనెల 22 నుంచి కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. దసరా సెలవుల సందర్భంగా 22-29 వరకు ట్రైనింగ్? ఇచ్చి, కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. సెలవుల తర్వాత కొత్త ఉపాధ్యాయులు పాఠశాలల్లో చేరాలి. అభ్యర్థుల సౌలభ్యం కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఏవైనా సందేహాలు ఉంటే 8125046997, 9398810958, 7995649286, 7995789286 ఈ ఫోన్ నంబర్లను సంప్రదించొచ్చని అధికారులు సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 19న అమరావతిలో సీఎం చంద్రబాబు నియామక పత్రాలను అందజేస్తారు.

**నవంబరులో మళ్లీ టెట్:** వచ్చే నవంబరులో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహించనున్నట్లు కోన శశిధర్ ప్రకటించారు. ఇప్పుడు మిగిలిన 406 పోస్టులను వచ్చే డీఎస్సీకి తీసుకువెళ్తామని, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు బోధించేందుకు ప్రత్యేక డీఎస్సీ కోసం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## పెండింగ్ కేసులపై దృష్టిపెట్టాలి

విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. నేరాలు కట్టడికి గస్తీ ముమ్మరం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని, డయల్-112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరి%శీ%చేటట్లు చూడాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు మరింత ముందస్తు చర్యలు తీసుకోవాలని, విరివిగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, స్టేషన్ లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్ మరియు కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాల ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలగురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె ఖాజావలి, ఎస్సై కె. మాధవ రావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## గ్యాస్ సిలిండర్ల వినియోగం

అర్హులే. ఒక రేషన్ కార్డులోని సభ్యుల పేర్లతో రెండు లేదా మూడు కనెక్షన్లు ఉన్నప్పటికీ రాయితీ మాత్రం ఒక్క కనెక్షన్‌కే వర్తిస్తుంది. టీడీపీ పాలనలో ఇచ్చిన దీపం కనెక్షన్లకూ 'దీపం 2.0' పథకం వర్తిస్తుంది. గ్యాస్ రాయితీ జమ కావాలంటే ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో లేదా డీలర్ వద్దకెళ్లి బుక్ చేసుకోవచ్చు. సిలిండర్ అందిన తర్వాత 48 గంటల్లో ఇంధన సంస్థలు రాయితీ సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తాయి. ఏవైనా సమస్యలు ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబరు 1967 కు ఫోన్ చేయవచ్చు. గ్రామ/వార్డు సచివాలయాల్లో, తహసీల్దారు కార్యాలయాల్లో పౌర సరఫరాల అధికారుల్ని సంప్రదించవచ్చు. ఆర్టీసీ బస్సుల్లో పెరిగిన ఆక్యుపెన్సీ: స్త్రీశక్తి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేటు (ఓఆర్) గణనీయంగా పెరిగిందని ఆ సంస్థ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. 60 డిపోల్లో 100 శాతం దాటిందని సంతోషం వ్యక్తం చేశారు. రావులపాలెంలో ఈ నెల 9న ఓఆర్ 130 శాతం నమోదైందని వివరించారు. ఒక్కో బస్‌స్టేషన్‌లో టాయిలెట్ల నిర్మాణానికి రూ.20 లక్షలు ఖర్చు కానుందని, జిల్లా కలెక్టర్లు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆర్థిక సహకారం అందించాలని ఆయన కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇకపై తండ్రులకూ భాగస్వామ్యం కల్పించనున్నట్లు మహిళాశిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకుమారి తెలిపారు. పలుచోట్ల ఆరేళ్ల పైబడిన పిల్లలు కూడా అంగన్‌వాడీల్లోనే ఉండిపోతున్నారనీ, వారిని బడిలో చేర్పించేలా కలెక్టర్లు దృష్టి సారించాలని కోరారు.

## కొత్తపల్లిలో స్మార్ట్ రేషన్
# కార్డుల పంపిణీ



**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**

మండలంలోని జి కొత్తపల్లి లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేపట్టారు. సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ అద్దంలో జరిగిన ఈ కార్యక్రమంలో పేదల సంక్షేమం కోసం కూటం ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందుకోసం బృహత్తర పథకాలు ప్రవేశపడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపి సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో
# ఉద్యమ వర్క్ షాప్





**పొన్నలూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా పరిశ్రమల కేంద్రం వారిచే ఉద్యమ వర్క్ షాప్ (ఆర్ ఏ ఎం పి) కార్యక్రమం లో భాగంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఉద్యమ వర్క్ షాప్ నిర్వహించారు. లబ్ధిదారులు బ్యాంక్ లకు లోన్ కోసమై వెళ్ళినప్పుడు ఉద్యమ సర్టిఫికెట్ కశ్చితం గా కావాలనీ కావున దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగిందనీ ఎంపీడీవో సుజాత, పరిశ్రమల శాఖ ప్రోత్సాహక అధికారులు గోగినేని థామ్సన్, సరస్వతి ధనలక్ష్మమ్మ, ఏ పి టి ఎస్ లక్ష్మీ దుర్గ లు తెలిపారు. అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో టైలరింగ్ విభాగం వెలుగు మహిళలు హాజరై కార్యక్రమం జయప్రదం చేశారు. బ్యాంక్ లోన్ కి ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్ అవసరమని పి ఎం ఈజిపి రుణాలపై వివరించారు.

## ప్రజా సంక్షేమమే
# కూటమి ధ్యేయం



**చిరికడ ప్రజలకు చేరువ ప్రతినిధి**

ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని టిడిపి మండల శాఖ అధ్యక్షుడు పూతల చిన్నం నాయుడు అన్నారు చీడికాడ సచివాలయంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కుటుంబ ప్రభుత్వం విశేషం గుర్తు చేస్తుందని అదే విధంగా రైతులకు ఆటోవాలాలకు మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు సచిబలై సిబ్బంది కూటమి నేతలు పాల్గొన్నారు.

## పిసిపల్లి వైద్యాశాలను సందర్శించిన
# కేంద్ర బృందం



**పిసి పల్లి/కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పథకంలో భాగం పిసిపల్లి ప్రభుత్వ వైద్యశాలకు మంగళవారం కేంద్ర బృందం పర్యటించింది. ఈ పర్యటనలో డాక్టర్ అజయ్ మిశ్రా, డాక్టర్ వర్ష ,డాక్టర్ భార్గవి ,డాక్టర్ చరిత ,లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిసిపల్లి ప్రభుత్వ వైశాలకు వచ్చే రోగులతో ముచ్చటించారు. రికార్డులను పరిశీలించారు. స్థానిక వైద్యశాలకు కావాల్సిన అవసరాలు అడిగి తెలుసుకున్నారు.ం

# రీడింగ్ పెరిగితే జైలుకే



## వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన ఎస్సై మాధవరావు

**(హనుమంతునిపాడు/కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి)**

హనుమంతునిపాడు ఎస్సై కె. మాధవరావు మంగళవారం కనిగిరి–హనుమంతునిపాడు రహదారిపై పలు ద్విచక్రవాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యంచేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. మద్యంచేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువుగా ఉన్నాయన్నారు. ప్రమాదాలు వలన ప్రాణనష్టం జరిగేఅవకాశం ఉన్నందున మద్యానికి దూరంగా ఉండాలన్నారు.

## మెడికల్ క్యాంప్ నిర్వహించిన
# వైద్య ఆరోగ్య సిబ్బంది



**పొదిలి ప్రజలకి చేరువ ప్రతినిధి :** పొదిలి నగర పంచాయతీ పరిధి లోని లక్కిసెట్టి పాలెం లో జ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త గా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శరత్ చంద్ర ఉచిత మెడికల్ క్యాంపు పెట్టడం జరిగింది. మరియు వైద్య సిబ్బంది తో ఇంటింటి జ్వరాలు మరియు లార్వా సర్వే జరిపారు.జ్వరాలు బారిన పడిన వారికి రక్త పూతలు సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ఈవర్షాకాలంలో ప్రజలు కొన్ని కొన్ని ఆరోగ్యానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, దోమలు కుట్టకుండా మరియు పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేశారు.పొదిలి నగర పంచాయతీ పరిధిలోని ఏరియా లలో అవసరం అయిన ప్రతి చోట ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియ చేశారు. ఈ కార్ర్యమంలో టీడీపీ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లికార్జున, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఎంఎల్ హెచ్ పి సుప్రజ , ఏఎన్ఎంలు విజయ, రాణి,ఆశాలు తదితరులు. పాల్గొన్నారు.


# పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రత

## గుడ్ హెల్ప్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ



**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి :** పరిశుభ్రత ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చనని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.మంగళవారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వ శాఖల సమన్వయంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ తయారుచేసిన “పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రత” అనే కరపత్రాన్ని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ పి. కృష్ణమోహన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్, మాట్లాడుతూ మన జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో మన సమాజంలో పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యమైన జీవితం అవసరమని అది సాధించాలంటే మన శుభ్రత మన బాధ్యత అనుకొని మన ఇల్లు మన వీధి మన ఊరు శుభ్రంగా ఉంటే రోగాలు తగ్గుతాయని ఆరోగ్యంగా ఉంటాము సమాజ అభివృద్ధి చెందుతుందని అన్నారు.సమాజానికి ప్రభుత్వశాఖల సమన్వయంతో గుడ్ హెల్ప్ చేస్తున్న సేవలు మరువలేనివని వారి సేవలను కొనియాడారు. కమిషనర్ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు,ఇంటి చుట్టుపక్కల,సామాజిక ప్రదేశాలలో పరిశుభ్రత పాటించడం మన అందరి బాధ్యత అని అన్నారు. స్వచ్ఛ భరత్ మిషన్,స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రజలకు అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనమైన విషయమని అన్నారు. కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్,మున్సిపాల్ కార్యాలయం మేనేజర్ ప్రసాద్, శానిటేరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,మెప్మా సిబ్బంది రమణమ్మ,దీప్తి, హనీఫా, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, కరాటే మాస్టర్ రాజేష్ పాల్గొన్నారు.

# చెరుకూరు, ముందల మోరి వారి పాలెంలో పొలంబడి






**పొన్నలూరు ప్రజలకి చెరువు ప్రతినిధి :** పొన్నలూరు మండలంలోని చెరుకూరు ముండ్లమూరి వారిపాలెం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి పంటను రైతులు పంట నమోదు చేసుకోవాలని,, అలాగే గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రతి భూమి పార్సెల్ నమోదు చేయాలని తెలిపారు.ప్రస్తుతం యూరియా మండలంలో 12 టన్నులు అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులకి అవసరం మేరకు పంట సాగును బట్టి రైతు సేవా కేంద్రంలో లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా లేదా ప్రవేటు డీలర్లు ద్వారా అందుబాటులోకి తెచ్చి రైతులందరికీ అందేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.యూరియా మరియు రసాయనిక ఎరువులను భూసార పరీక్షలు ఆధారంగా అవసరానికి మించి వాడకూడదని,పైపాటుగా నానో యూరియా, నానో డి ఏ పి వాడుకోవాలని సూచించారు. పచ్చి రొట్టె ఎరువుల ద్వారా భూసారాన్ని వృద్ధి చేసుకోవాలని తెలిపారు,రాబోయే రోజుల్లో డ్రోన్ ద్వారా రైతులకు మందులు పిచికారి చేసే విధానం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.నల్ల బెర్లి పొగాకు సాగు చేయకూడదని సూచించారు.సాగు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోబడునని తెలియజేసారు. ఖరీఫ్ ,రబీ సీజన్లో వేసే ప్రతి కౌలు రైతు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు మీరు వేసే పంటను తెలియజేసి గ్రామ రెవెన్యూ అధికారులు ద్వారా కౌలు ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చునని, తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు,ఎరువులు, ధాన్యం అమ్ముకోవడానికి, ప్రకృతి వ్యాపారిత్యాల వల్ల వచ్చే పంట నష్టం లేదా పంట పండకపోతే ఇన్సూరెన్స్, బ్యాంకు నుండి పంట రుణాలు మరియు అన్నదాత సుఖీభవ వంటి పథకాలను పొందవచ్చునని తెలియజేశారు. అన్నదాత సుఖీభవ లో లబ్ది పొందని రైతులు చనిపోయిన వారు, తప్పుగా ఆధార కార్డ్ లింక్ అయినవారు, బ్యాంక్ నందు ఎన్ పి సి ఐ కాని రైతులు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి సచివాలయం లో సరిచేసుకోవాలి సూచించారు.అలాగే చెరుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వడ్డే.మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసి వాటి ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో పంపిణీ చేసేందుకు సంఘాలను బలోపేతం చేస్తున్నారని, మరియు చెరుకూరు పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు ఎరువులు సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సెక్రటరీలకు సూచించారు. అధిక యూరియా, రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతినడం కాకుండా మన ఆరోగ్యం దెబ్బతిని క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు.కావున ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయ పద్ధతి లో పంటలు సాగు చేయాలని సూచించారు.పై కార్యక్రమంలో చెరుకూరు గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ సబీహా పశు వైద్య సహాయకులు కె.హరీష్, ముండ్లమూరి వారిపాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు డి.దివాకర్ పశు వైద్య సహాయకులు షేక్.శాన్విన్ మరియు రెండు గ్రామాల పెద్దలుమరియు రైతులు పాల్గొన్నారు.

## ఎంఈఓను సన్మానించిన
# ఉపాధ్యాయులు



**కనిగిరి, ప్రజలకు చేరువ :** పిసిపల్లి మండలం నుంచి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు , జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు గా అవార్డ్ తీసుకున్న , మండల విద్యాశాఖాధికారి గురిందపల్లి సంజీవికి ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకి ఎం ఆర్ సి పీసీపల్లి నందు ఘన సన్మానం జరిగింది, ఈ సందర్మంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని ఈశ్వరీ భూషణ్ ని, కేజీబీవీ ప్రిన్సిపల్ సుజాతని, పాన్ ఇండియా బెస్ట్ టీచర్ అవార్డ్ గ్రహీత శ్రీ స్వర్ణ రమణయ్య సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిసి పల్లి ఎంఈఓ 2 శ్రీనివాసులు మాజీ ఎంఈఓ మహంకాళీ నరసింహారావు సిఎస్పురం ఎంఈఓ రాజాల కొండారెడ్డి గోగడ రత్నయ్య వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, మండల ఉపాధ్యాయులు అందరూ కూడా పాల్గొనటం జరిగింది.

## నిబంధనలను పాటించకపోతే
# కఠినచర్యలు

## ఆర్టీవో టివిఎన్ నాగలక్ష్మి





**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి.వి.యన్ లక్ష్మీ ఆధ్వర్యం లో ఆర్టిసి బస్టాండ్ దగ్గర వాహనములపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంవిఐ జంగాల అనిల్ వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. వాహనముల ధ్రువపత్రాలను పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డ్రైవింగ్ లైసెన్సు లేకుండా నడుపుచున్న 7 ద్విచక్ర వాహనములను, ఒక ఆటో రిక్షా లపై కేసు నమోదుచేసి రూరల్ పోలీస్ స్టేషన్ లో సీజ్ చేశారు .ఈకార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ రవాణశాఖాధికారి టివియన్ నాగ లక్ష్మీ వాహనచోదకులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనమును నడుపునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వాహనములలో ఉంచుకోవలసిన ధృవీకరణ పత్రముల గురించి తెలియచేస్తూ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనములను నడుపవలెనని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించి డ్రైవింగ్ లైసెన్సు కలిగివుండి అన్ని ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకున్న వాహనచోదకులను ప్రోత్సహిస్తూ ఆపిల్ యిచ్చి ఇదేవిధంగా కందుకూరు నియోజకవర్గం లోని ప్రతి ఒక్క వాహనదారులు బాధ్యతగా ఉంటూ ఎవరు కూడా ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా తమ గమ్యస్థానములకు చేరవలెనని తెలియచేశారు.

## మిట్ట వెంకటేశ్వరరెడ్డి అకాల మరణం
# చాలా బాధాకరం

## మిట్ట వెంకటేశ్వరరెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల



**కనిగిరి, ప్రజలకి చేరువ**

నిన్న రాత్రి చల్లగిరిగల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మిట్ట వెంకటేశ్వర రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకుని ఈరోజు స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు పార్టీ నాయకులు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి ప్రమాదానికి గల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిట్ట వెంకటేశ్వరరెడ్డి అకాల మరణం చాలా బాధాకరం, పార్టీకి తీరనిలోటు అన్నారు. ఈ సందర్భంగా ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని భగ వంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, మిట్ట రమేష్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి,బత్తుల మాలి,సంగటి మహేందర్ రెడ్డి, పలుకూరి భాస్కర్, మార్తాల వెంకటేశ్వరరెడ్డి తదితర పాల్గొని నివాళులర్పించారు.

### డ్వాక్రా సంఘాల లెక్కలు
# సక్రమంగా ఉండాలి



**కొండిపి ప్రజలకి చేరువ ప్రతినిధి**

స్వయం సహాయక సంఘ సభ్యుల ఆర్థిక లావాదేవీలు, నిల్వలు ఇకనుండి ఎప్పటికప్పుడు పక్కగా లెక్కలు తేల్చడం జరుగుతుందని ఏపీ డి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కొండేపి డి ఆర్ డి ఏ వెలుగు కార్యాలయంలో మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బి గోపీనాథ్ అధ్యక్షతన మండలంలోని అందరూ గ్రామ సంఘ సహాయకులకు సమీక్ష అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా స్థాయి నుంచి ఏపీ డి పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏ ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ సర్ఫ్ సంస్థ ద్వారా తీసుకున్నటువంటి చారిత్రాత్మక నిర్ణయం వలన, స్వయం సహాయక సంఘ సభ్యుల ఆర్థిక లావాదేవీలపై సాంకేతికతను ఉపయోగించుకుంటూ కొత్త యాప్పు తీసుకొని వచ్చినందున, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక లావాదేవీలను ఆన్లైన్ విధానంలో నమోదు చేయటం జరుగుతుందని అన్నారు. ఆన్లైన్ విధానంలో డిజిటల్ లావాదేవీలు ద్వారా చెల్లింపులు చేయటం వలన ప్రతి సభ్యురాలికి వారి, అప్పు రికవరీలు నిలవలపై పూర్తి అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. ఇందువల్ల ప్రతి సభ్యురాలికి కూడా తాము చెల్లించినటువంటి రుణం వారికే జమవుతుందా లేదా అనే అనుమానాలు తొలగిపోతాయని అన్నారు. ఇప్పటివరకు పలు మండలాల్లో పలుచోట్ల శ్రీనిధి ఉన్నతి సిఐఎఫ్ రుణాల రికవరీల చెల్లింపులలో సంబంధిత వివోఏలు అవకతవకలు చేసినందున రుణాలు ఒక మొండి బకాయిలుగా మారాయని అన్నారు. ఇటువంటి అవకతవకలకు పాల్పడే వారికి చెక్ పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుందన్నారు ఈ సాంకేతికతను అందరూ అర్థం చేసుకొని అవగాహన కల్పించుకొని అనుసరించాలని కోరారు. ఎవరైనా అవకతవకలకు పాటుపడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రాజెక్టు ద్వారా అమలవుతున్నటువంటి మానవాభివృద్ధి కార్యక్రమాలైనటువంటి జెండర్ అసమానతలు గర్భిణీలకు బాలింతలకు పసిపిల్లలకు పౌష్టికాహారం అందించే నిమిత్తం ఏర్పాటైనటువంటి పెరటి కోళ్లు పెరటి తోటల విత్తనాలను విరివిగా అందించి అందించాలని తెలియజేశారు. ఏటీఎం బి గోపీనాథ్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం కొండేపి మండలానికి 15 కోట్ల వరకు త్రినిధి రుణాలు ఒక కోటి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ రుణాలు మరియు ఒక కోటి సిఐ రుణాలను సంఘ సభ్యులకు అందించి జీవనోపాధికి సహకారం అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా గ్రామ సంఘాల రికార్డులను సక్రమంగా రాస్తున్నారా లేదా అని పర్యవేక్షణ చేయాలని సీసీలకు సూచించారు. ప్రతి నెల గ్రామ సంఘ సహాయకులు వారి గ్రామ సంఘానికి సంబంధించినటువంటి మాస నివేదికలను మండలా కార్యాలయానికి అందించాలని తెలిపారు.

### బదిలీ సిబ్బందికి
# ఘన సత్కారం





**కొండిపి ప్రజలకి చేరువ ప్రతినిధి**

కొండపి మండలం పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బదిలీపై వెళ్తున్న ఆరుగురు వైద్య సిబ్బందికి ఘనంగాస్కరించారు. బదిలీపై వెళ్లిన ఎం రవిబాబు, వేటపాలెం బి సుజాత, దేవరపాలెం ఎం సునీత, నిడమనూరు బి రాధ, మద్రిపూడి పి బాలకోటయ్య, వేములపాడు టి శ్రీనివాసులు, వేములపాడు హాస్పటలకు బదిలీపై వెళ్తున్న సిబ్బందికి అభినందన వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెట్లూరు ఆస్పత్రి సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఒకేసారి ఇంతమంది సభ్యులు బదిలీలపై వెళ్ళటం బాధాకరంగా ఉందని హాస్పటల్ సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా వెళ్ళవలసి వస్తుందని సిబ్బంది మనోవేదనకి గురయ్యారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు ఎమ్మెల్యే హెచ్ పి లు హాస్పిటల్ డాక్టర్లు పాల్గొన్నారు.

### టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ
# ఓజోన్ పొర పరి రక్షణ దినోత్సవం





**కందుకూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు ఈరోజు ఓజోన్ పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ, పర్యావరణానికి మానవుడు నష్టం కలిగించడం వల్ల ఓజోన్ పొర క్షీణిస్తుందని, క్లోరో ఫ్లోరో కార్బన్ ల యొక్క వినియోగం, పెరిగిపోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని ఫలితంగా ఓజోన్ పొర దెబ్బ తింటుందని ఆయన తెలిపారు. పర్యావరణాన్ని అతి ముఖ్యమైన ఓజోన్ పొరను కాపాడుకోవడం మనందరి కర్తవ్యం మరియు ముఖ్యమైన బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రసాయన శాస్త్ర విభాగ ఇంచార్జ్ బి కమల్ బాబు మాట్లాడుతూ, 1994లో జరిగిన ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీలో ప్రతి సంవత్సరం సెప్టెంబరు 16న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. 1987లో మాంట్రియల్ ప్రోటోకాల్‌పై సంతకం చేసిన తేదీకి జ్ఞాపకార్థంగా దీనిని నిర్వహించాలని నిర్ణయించారు. ఓజోన్ క్షీణతకు, ఓజోన్ రంధ్రం ఏర్పడడానికీ ప్రధాన కారణం కృత్రిమ రసాయనాలు – ముఖ్యంగా హేలోకార్బన్ రిఫ్రిజెరంట్లు, ద్రావకాలు, చాలకాలు, క్లోరోఫ్లూరోకార్బన్‌లు , హేలోన్‌లు వీటిని ఓజోన్ హారక పదార్థాలుఅని అంటారు, అని తెలియజేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ఫిజిక్స్ విభాగ ఇంచార్జ్ డాక్టర్ ఎన్వి .శ్రీహరి మాట్లాడుతూ ఓజోన్ పొర ప్రధానంగా భూమి యొక్క వాతావరణంలోని దిగువ భాగంలో (స్ట్రాటో స్పి యర్ )కనిపిస్తుంది. ఇది సూర్యుడి నుండి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాలలో 97-99% గ్రహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది, ఇవి భూమిపై జీవానికి హాని కలిగిస్తాయి. ఓజోన్ పొర లేకపోతే, లక్షలాది మందికి చర్మ వ్యాధులు వచ్చేవి అదే విధంగా రోగనిరోధక శక్తి బలహీనపడేవి. ఓజోన్ అనేది మూడు ఆక్సిజన్ అణువులతో (%వా%3) తయారైన వాసన లేని, రంగులేని వాయువు. సైన్స్ నుంచి గ్లోబల్ యాక్షన్ అనేది ఈ ఏడాది థీమ్. అంటే శాస్త్రవేత్తలు కనుగొన్న ఓజోన్ క్షయం యొక్క సమస్యలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం, ఆపై దాని పరిష్కారం కోసం ప్రపంచ దేశాలు సమిష్టిగా చర్యలు తీసుకోవాలని సూచిస్తుంది. ఈ సందర్భంగా రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కె వి పద్మావతి, జంతు శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఐ అనూష గారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు అనేక మోడల్స్, చార్ట్స్ తో ఎంతో అవగాహన కల్పించే ఒక ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంత ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ ఎం తిరుపతి స్వామి, కె నరేష్ రాజా, జి బ్రహ్మయ్య, డాక్టర్ సి. హెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# విరాట్ కోహ్లీ బయోపిక్ తీయను

## నేను కష్టమైన సబ్జెక్ట్‌నే ఎంచుకుంటా : డైరెక్టర్
## విరాట్ చాలా ఎమోషనల్, బ్యూటిఫుల్ పర్సన్ అంటూ కితాబు



భారత క్రికెట్‌లో విరాట్ కోహ్లీది ప్రత్యేక స్థానం. సచిన్, ధోనీ తరువాత ఆ స్థాయిలో భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి మంచి పేరు అందుకున్నాడు. అశేష అభిమానులను సొంతం చేసుకున్నాడు. ముఖ్యంగా కోహ్లీ సాధించిన విజయాలు, రికార్డుల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కేవలం కోహ్లీ కోసమే క్రికెట్ మ్యాచ్ లు చూసే వారు చాలామంది ఉన్నారు. కేవలం ఆటతోనే కాదు తన ప్రవర్తన, క్రమశిక్షణతోనూ అందరి మన్ననలు అందుకున్నాడు. అయితే ఇక విరాట్ కోహ్లీ పర్సనల్ లైఫ్?లో కూడా ఎన్నో ఆసక్తికర మలుపులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో క్రికెట్ అభిమానులు విరాట్ కోహ్లీ బయోపిక్ వస్తే చూడాలని ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. గతంలో దీనికి సంబంధించి పలు ఊహాగానాలు వినిపించాయి. కానీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇప్పుడు కోహ్లీ బయోపిక్?పై బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ మాట్లాడారు. తన అప్?కమింగ్ మూవీ నిశాంచి ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను విరాట్? కోహ్లీ బయోపిక్?కు దర్శకత్వం వహించాలనుకోవడం లేదని ఆయన తెలిపారు. విరాట్ కోహ్లీ బయోపిక్?ను తాను ఎప్పటికీ తీయనని వెల్లడించారు. "నేను కోరుకుంటానో లేదో నాకు తెలియదు. ఎందుకంటే అతడు ఇప్పటికే చాలా మందికి ఓ హీరో. నేను బయోపిక్ చేయాల్సి వస్తే, ఒక వ్యక్తి జీవితంలో కష్టమైనదాన్ని మాత్రమే ఎంచుకుంటాను" అని తెలిపారు.. "విరాట్? ఒక బ్యూటిఫుల్ పర్సన్. నాకు అతడు వ్యక్తిగతంగా తెలుసు. చాలా భావోద్వేగానికి లోనవుతాడు, అద్భుతమైన క్రమశిక్షణ కలిగిన అద్భుతమైన వ్యక్తి. సామాన్యుల్లో భాగం కావడానికి రెడీగా ఉంటాడు. ఎప్పుడూ దూరంగా ఉండటానికి ఇష్టపడడు. అందుకే నేను ఎల్లప్పుడూ ఆరాధించే వ్యక్తుల్లో అతడు కూడా" అని చెప్పారు. కోహ్లీని వేరే క్రికెటర్?తో పోల్చితే బాధ కలుగుతుందని చెప్పుకొచ్చారు. ఇక అనురాగ్ విషయానికొస్తే, ఇప్పటికే ఆయన వైవిధ్యమైన సినిమాలతో సినీ ఇండస్ట్రీలో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. దేవ్ డి, గ్యాంగ్స్ ఆఫ్ వస్సేపూర్ పార్ట్ 1 %డ% పార్ట్ 2, రామన్ రాఘవ్ 2.0, లస్ట్ స్టోరీస్ వంటి వివిధ సినిమాలు రూపొందించి మెప్పించారు. అనేక హిట్స్?ను కూడా అందుకున్నారు. ఇప్పుడు యాక్టర్ గా అలరిస్తున్నారు. ఇప్పటికే కోలీవుడ్, మాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఇప్పుడు డెకాయిట్ తో టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్నారు. అదే సమయంలో ఇప్పుడు నిశాంచి మూవీతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఐశ్వరి ఠాక్రే తొలిసారిగా నటిస్తున్న చిత్రం ఇదే. ఉత్తర్?ప్రదేశ్ నేపథ్యంకతో సాగనున్న ఆ సినిమాలో బబ్లూ, డబ్లూగా డ్యూయల్ రోల్ పోషిస్తున్నారు. ఇందులో మోనికా పన్వర్, వేదిక పింటో, మహమ్మద్ జీషన్ అయూబ్, కుముద్ మిశ్రా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న థియేటర్లలోకి రానుంది.

# వరల్డ్‌కప్ విజేతలకు ఈడీ సమన్లు

## మనీలాండరింగ్ కేసులోనే!
## బెట్టింగ్ యాప్ ప్రమోషన్ వివాదం- ఆ ఇద్దరికి ఈడీ నోటీసులు



భారత మాజీ క్రికెటర్లు, వరల్డ్‌కప్ విజేతలు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. సెప్టెంబర్ 22న ఊతప్ప, 24న యువరాజ్ సింగ్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. వారితో పాటు సినీ నటుడు సోను సూద్‌కు కూడా ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ నలుగురు ఆటగాళ్లు 1xBet అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌తో సంబంధం కలిగి ఉన్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారని మీకు తెలియజేద్దాం. వారు చాలా మంది వ్యక్తులను మరియు పెట్టుబడిదారులను కోట్లాది రూపాయలు మోసం చేశారని లేదా పెద్ద మొత్తంలో పన్నులు ఎగవేసినట్లు చెబుతున్నారు. ఈ విచారణ అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించినది కాబట్టి, యువీ, ఊతప్ప వాంగ్మూలాలను మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నమోదు చేస్తారు.

**గతంలో ఆ ఇద్దరికి** : గతంలో ఇదే కేసులో, టీమ్‌ఇండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్, సురేశ్? రైనాను కూడా ఈడీ విచారణకు పిలిచింది. ఈ ఆటగాళ్ల నుండి యాప్‌కు సంబంధించిన లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల గురించి ఈడీ సమాచారాన్ని సేకరించింది. తాజాగా యువీ, ఊతప్పకు కూడా నోటీసులిచ్చింది. ఈ నలుగురు మాజీ ఆటగాళ్లు 1xBet అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు మోసం చేసి రూ.కోట్లు పన్నులు ఎగవేసినట్లు వెల్లడైంది. 1x Bet వెబ్‌సైట్ ప్రకారం, గత 18 ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వివిధ స్పోర్ట్స్ ఈవెంట్లపై బెట్టింగ్ వేస్తే భారీ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. అయితే 70 భాషల్లో ఈ యాప్ ఉండడం గమనార్హం. అయితే ప్రస్తుతం ఈడీ దర్యాప్తు ప్రారంభ దశలో ఉందియ. ఈ అక్రమ యాప్ ప్రమోషన్‌లో లేదా మరేదైనా విధంగానైనా ఆటగాళ్ల పేర్లు లేదా ఫొటోలను ఉపయోగించారా అనే దానిపై ఏజెన్సీ దృష్టి పెట్టింది.

**క్రికెట్ నుంచి రిటైర్మెంట్** : తాజాగా సమన్లు అందుకున్న యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప ఈ ఇద్దరు కూడా ఇప్పటికే క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. అయితే ఈ ఇద్దరు ఆటగాళ్లు ఈ సంవత్సరం జూలై- ఆగస్టులో ఇంగ్లాండ్‌లో జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025లో ఆడారు. కాగా ఈ ఇద్దరూ టీమ్‌ఇండియా నెగ్గిన 2007 టీ20 ప్రపంచకప్ జట్టులో సభ్యులు. 2011 వన్డే వరల్డ్‌కప్‌లోనూ యువీ విన్నింగ్ టీమ్‌లో మెంబర్.

# 10ఏళ్లకు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్- కట్‌చేస్తే 13ఏళ్లకే 2 గోల్డ్ మెడల్స్

మహారాష్ట్ర థానేకు చెందిన 13 ఏళ్ల ఇషాన్ అనేకర్ కిడ్నీ మార్పిడి వంటి పెద్ద శస్త్రచికిత్స జరిగినా, వరల్డ్? కాంపిటీషన్స్?లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించి ఔరా అనిపించాడు. జర్మనీలో జరిగిన వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్ 2025లో ఇషాన్ రెండు బంగారు పతకాలు, ఒక రజత పతకం గెలుచుకుని చరిత్ర సృష్టించాడు. దీంతో భారత్ నుంచి ఈ అరుదైన ఘనత సాధించిన అతి పిన్న వయస్కుడిగా ఇషాన్ రికార్డ్ కొట్టాడు.

**ప్రపంచ మార్పిడి క్రీడలు 2025 :** ఆగస్టు 17- 24 మధ్యలో జర్మనీలోని డ్రెస్డెన్‌లో జరిగిన వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్ 2025లో ప్రపంచం నలుమూలల నుంచి అవయవ మార్పిడి జరిగిన ఆటగాళ్లు పాల్గొన్నారు. ట్రాన్స్?ప్లాంట్ నుంచి ప్రాణాలతో బయటపడినవారి ప్రోత్సహించే విధంగా, అవయవ దానంపై అవగాహన కల్పించేలా ఈ పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలో 60 కంటే ఎక్కువ దేశాల నుంచి సుమారు 1600 మంది ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈ వరల్డ్ ట్రాన్స్?ప్లాంట్ గేమ్స్?ను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ గుర్తింపు ఉంటుంది.

**అవగాహన కోసమే :** ఈ పోటీ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. దీనిలో అవయవ మార్పిడి, అవయవ దాతలు పాల్గొంటారు. అవయవ దానం, దాని



ప్రాముఖ్యతను హైలైట్ చేయడానికి చేసే ప్రయత్నమే ఈ వరల్డ్ ట్రాన్స్?ప్లాన్ గేమ్స్. ఈ సంవత్సరం భారత్?? నుంచి 49 మంది అవయవ మార్పిడి గ్రహీతలు, 8 మంది అవయవ దాతలు ప్రాతినిధ్యం వహించారు. ఇందులో వాళ్లు తదితర ఈవెంట్లలో 16 బంగారు, 22 రజత, 25 కాంస్య పతకాలతో సహా మొత్తం 63 పతకాలను సాధించారు.

**ఇషాన్ అనేకర్ కథ :** భారత్‌కు గోల్డ్ సాధించిన 13 ఏళ్ల ఇషాన్ అనేకర్ పాత్ర చాలా ముఖ్యమైనది, అతను మూడు పతకాలు గెలుచుకుని చరిత్ర సృష్టించాడు. ఇషాన్ 100 మీటర్ల ఫ్రీ స్టైల్, 200 మీటర్ల ఫ్రీ స్టైల్ స్విమ్మింగ్‌లో బంగారు పతకాలు సాధించగా, 50 మీటర్ల బటర్ ఫ్లై స్విమ్మింగ్‌లో రజత పతకం దక్కించుకున్నాడు. ఇదే కాకుండా అతని తండ్రి అనంత్ అనేకర్ డార్ట్స్, పెటాంక్యూలో రెండు రజత పతకాలు కూడా గెలుచుకున్నాడు. ఈ విధంగా, ఈ తండ్రీకొడుకులు కలిసి ఐదు పతకాలు గెలుచుకుని భారత్ గర్వపడేలా చేశారు.

**10ఏళ్ల వయస్సులో కిడ్నీ మార్పిడి**

కాగా, ఇషాన్ థానేలోని హిరానందాని ఫౌండేషన్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. అతనికి 10ఏళ్ల వయసులో, కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకోవలసి వచ్చింది.

PRINTED,PUBLISHED AND OWNED BY NARALA MURALI PRINTED AT SUNDAY PRINTING PRESS, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006.
AND PUBLISHED FROM H NO. 5-212-4, KOTTURU , KANIGIRI, PRAKASAM, ANDHRA PRADESH - 523230 RNI NO : APTEL 2020/80178. CELL : +91 891 934 5606 EDITOR : KUMAR